
# హార్స్లీ హిల్స్

మొరవపల్లె ఎ. రెడ్డి



హార్స్లీ కొండ ఉపరితలానికి చేరుకుంది వాన్. అందులోనుండీ ముందుగా దిగేసింది శారద. లేత నీలం రంగు షిఫాన్ చీర- మేచింగ్ బ్లౌజు, రెండు జడలు. హోరున వీస్తున్న గాలికి ముంగురులు ముఖమంతా పరుచుకున్నాయి. రెపరెపలాడే పయ్యెదను ఓ చేత్తో అదిమిపట్టి, మరో చేత్తో చీర కుచ్చెళ్ళను సర్దుకుంటూ చుట్టూ కలియచూచింది.

సముద్ర మట్టానికి మూడువేల అయిదు వందల అడుగుల ఎత్తు ఉన్న ఆ కొండ, కోనల నడుమ పుష్ప సౌరభాలతో మత్తెక్కిస్తూంది.

వానులోనుండి శారద తల్లీ, తండ్రి, అన్న, వదినె వైదేహి, చిన్నక్క, ఆమె భర్త, ఆఖరున శారద భర్త రత్నాకర్ దిగారు. దిగిన వాళ్ళు దిగినట్టే ఆ సౌందర్యాన్ని వీక్షిస్తూ అబ్సర్వేషన్ పాయింట్స్ కోసం వెదుక్కుంటూ ముందుకు నడిచారు.

దారిలో ఓ పెద్ద బంగళా చుట్టూ పలురకాల పుష్ప జాతులు, ఝుమ్మంటున్న తుమ్మెదల గుంపులు, తేనెటీగల పాటలు.

"పూర్వం కలెక్టరుగా ఉన్న హార్స్లీ దొర ఈ కొండ మీద ఈ బంగళా కట్టించాడట. అందుకే ఆ పే రొచ్చిందిట." పెద్దన్న గట్టిగా వదినతో చెబుతూంటే మౌనంగా విని ముందుకు కదిలింది శారద.

ఆ ప్రక్కనే ఎత్తున ఉన్న రిజర్వాయర్ చూడ్డానికి బిలబిలమంటూ ఎక్కేస్తున్నారు చిన్నక్క, ఆమె భర్త, వెనకాల తల్లీ తండ్రీ. వారి వెంట రత్నాకర్ ఉండడం గమనించి రిజర్వాయర్‌కు దారితీసే మెట్లు ఎక్కడం విరమించుకొని, వెనుదిరిగి అవుపించే బాట వెంట నడిచింది శారద.

"ఇది ఎండాకాలంలో గవర్నరుగారి విడిది చిన్నమ్మాయిగారూ!" అప్పటిదాకా చెట్టు నీడను విశ్రమిస్తున్న బంగళా వాచ్‌మేన్ లేచి నవినయంగా పరిచయం చేశాడు.

అది శీతాకాలం కావడంతో బంగళా మూతపడి ఉంది. చుట్టూ రంగురంగుల గులాబీలు, డాలియాలు, లిల్లీలు, జెరేనియమ్స్ విరగబూసి ఉన్నాయి.

ఓ పసుపు గులాబీ- ఆకులతో త్రుంచి శారద చేతిలో ఉంచాడు వాచ్‌మేన్. అందుకొని దాని సువాసన నాఘ్రాణించింది.

"ఇప్పు డేముందండీ, అమ్మాయిగారూ! గవర్నరూ విడిది చేసినప్పుడు చూడల్ల ఇక్కడ- వచ్చేకర్లు, పోయేకార్లు... ఒకటే మోత! జనం, పోలీసోళ్ళు. ఓహ్! అయ్యగారికోసం ఓ ఆస్పత్రి కూడా స్పెషల్‌గా నడిపిస్తారు."



వాచ్‌మెన్ చెప్పేది వింటూ బంగళా చుట్టూ తిరిగిచూచి, అతడి చేతిలో రూపాయి పడేసి ముందుకొచ్చింది శారద.

రిజర్వాయర్ చూడ వెళ్ళినవాళ్ళూ తిరిగి వచ్చేశారు. అంతా ముందుకు వెళ్ళారు. దూరంగా అవుపిస్తున్న పి. డబ్ల్యు. డి. బంగళాలు, రెసిడెన్షియల్ స్కూల్, సినీతారలు కొని అట్టేపెట్టుకున్న పాట్లు చూచుకుంటూ కుడివేపున రాతిలో

నిర్మించిన చెరువుకేసి నడిచారు.
అప్పటికి అపరాహ్ణవేళ మించి పోవడంతో తిరిగి వాన్ ఉన్న చోటు చేరుకున్నారు.
ఒకరు జంపకాణ, మరొకరు కాఫీ ఫ్లాస్కు, పులిహోర గిన్నె, కూరలున్న కారియరు, మంచినీళ్ళ బిందె-అన్నీ చేరవేసి ఆరుబైట చదునైన బండమీద కూర్చున్నారు.
ఆకుల్లో వడ్డించిన పదార్థాలు ఎంతో రుచిగా ఉన్నాయంటూ ఛలోక్తులు, నవ్వులూ విసురుకుంటూ పాత్రలు ఖాళీ చేసి కడుపునింపుకున్నారంతా.
శారద దూరంగా కూర్చుండిపోయింది. రత్నాకర్ కూడా ఎవరితోటీ కలవకుండా ముభావంగా, ఎడంగా కూర్చున్నాడు.
ఫెళ్ళున కాసే ఎండ అయినా అందులో వేడిమి లేదు. ఓ విధంగా చలిగాలిగ ఉంది. లోతైన లోయలు, ఆ లోయల్లో విరబూసిన జాలారి పూలు, వాటి సౌరభాన్ని మోసుకొచ్చే పిల్లగాలులు-వాతావరణంఅతి మనోహరంగానూ ఉంది. తరులతల్లో దాగున్న శుకపిక శారికాదుల కలకూజితాలు కర్ణ మధురంగా ఉన్నాయి.

అందరూ రెండు గ్రూపులుగా చేరి పేక, ఛెస్ ఆడుతున్నారు. అయినా శారద దూరంగానే ఉండిపోయింది.
చేతిలోని పుస్తకంలో పెన్నుతో ఏమిటో వ్రాసుకుంటూ కూర్చున్న రత్నాకర్ వైపు చూడకూడదనుకుంటూనే చూసింది శారద. చామనఛాయలో ఒడ్డూ పొడుపూ ఉన్న వ్యక్తి. చెదరిన ఉంగరాల జుట్టు దుబ్బురేగి ఉంది. లాల్చీ బటన్ ఊడిపోయి వక్షస్థలం నల్లగా అగుపిస్తూంది.

'నాన్నగారికీ, అన్నయ్యకూ ఈ ఎద్దు మొద్దు స్వరూపాన్ని అల్లుడుగా తెచ్చుకోవాలని ఎలా అనిపించిందో? ఎంత చదువు ఉంటేనేం... పాలేరులా సొంత పొలంలో పడి అల్లాడ్డానికి! వ్యవసాయ శాస్త్రంలో పోస్టు గ్రాడ్యుయేటంటే ఎవరూ నమ్మరు. కాస్తయినా నీట్‌నెస్ లేదు. ఆ మనిషి ఏ బట్ట తొడుక్కున్నా, వాటి అందమే మరుగౌతుంది! ఓ సిగరెట్ అయినా కాల్చడానికి చేతకాని అనాగరికుడు! పెళ్ళికి ముందు తను ఎన్నెన్ని కలలు కంది. తనకు కాబోయే భర్త చక్కగా సినీ హీరోలా, నవలల్లో నాయకుడిలా ఖరీదైన బట్టల్లో, విలాసంగా కాల్చే సిగరెట్టుతో, హుందాగా నడుస్తూ, చిరునవ్వు చెరగని ముఖంతో, కవ్వించే కళ్ళతో అస్తమానం తన్ను రాసుకు పూసుకు తిరుగుతూ కార్లలో తిప్పేవాడై ఉండాలని, డాషింగ్ నేచర్ ఉండాలని!...కాని కలలన్నీ కల్లలై కడపటికి దూర దూరంగా బెదురు గొడ్డులా కారు నలుపులా...అబ్బ! అతడితో కాపురం చేసేకన్నా ఇలా కన్యగా మిగిలిపోవడం నయం. వైదేహి వదినె తన్నర్థం చేసుకుంది కాబట్టి తను ఇలా ఉండగలిగింది. తన మనసులో అతగాడిపట్ల విముఖత్వం ఎరుగున్న వైదేహి వదిన ఎంతో మంచిది! ఆలోచిస్తూ అప్రయత్నంగా వైదేహివంక చూచింది. వైదేహి పేక ఆడ్డంలో మునిగి ఉంది.
ప్రకృతి ఒడిలో, వినీలాకాశం క్రింద స్వేచ్ఛగా కూర్చున్న ఆ సమయాన రత్నాకర్ హృదయం ఉరకలువేసింది. అతడిలోని భావుకుడు స్వేచ్ఛగా గాలి పీల్చుకున్నాడు.
హృదయాన్ని కదిలించివేసే భావ పరంపరలను అక్షర రూపంలో ముందు పరుస్తున్న వాడల్లా అప్రయత్నంగా తలెత్తి శారదవైపు చూచాడు.
అన్యమనస్కంగా ఎటో చూస్తూం దామె. మంచి నైపుణ్యం గల శిల్పి చేతిలో తయారైన శిల్పంలా ఉంది. సూర్యకాంతి ఆమె శరీర ఛాయకు మెరుగులు దిద్దుతోంది. రెండు జడల్లో ఒకటి భుజం మీదుగా ముందుకు పడి ఒడిలో ఒదిగి కూర్చుంది. జడలో పసుపు పచ్చ గులాబి ఆకుల మధ్య తాజాగా ఉంది. చెవుల్లో బంగారు రింగులు తళుకు లీనుతున్నాయి. కట్టిన నీలం రంగు షిఫాన్ చీర రెపరెపలాడుతూ గాలిలో ఆడుకుంటూంది. తనపట్ల ఈ విముఖత్వ మెందుకో? ఇష్టం లేకపోతే పెళ్ళికి ముందే చెప్పవచ్చుగా? భార్య ఉండీ తను బ్రహ్మచారి. ఆలోచనలు విరమించుకొని చుట్టూ కలియ చూశాడు.
వాను డ్రైవరుతో వైదేహి ఏదో మాట్లాడుతూ అవుపించింది.
ప్రొద్దు పడమటికి వాలిపోయింది. కొండ కీవలి వైపు చూడవలసిన ప్రదేశాలు చాలా మిగిలిపోయాయి.
ఫ్లాస్కులోని వేడి కాఫీ తలా ఒక గుక్క తాగి, తిరిగీ తలా ఒక దిక్కుగా చెదిరిపోయారు.

చీకట్లావరిస్తున్నాయి. నెమ్మది నెమ్మదిగా చలి విజృంభించింది. అందులోనూ శీతాకాలం చలి! పూర్ మేన్స్ ఊటీ అన్న పేరును సార్థకం చేసే హార్సిలీ హిల్స్ నెమ్మది నెమ్మదిగా సుషుప్తిలోకి జారుకుంటున్నాయి.
పిట్టల కోలాహలం అధికమైంది. బంగళాల్లో ఒకటీ అరా లైట్లు వెలిగాయి. పశ్చిమాన కొండల మధ్య ఆకాశం కుంకుమ వర్ణంలో ముస్తాబైంది. మేఘాలు రంగురంగుల చీరలు ఆరవేసినట్లు


నావెల్టీగల కథావస్తువుతో శ్రీమహాలక్ష్మి వారి వెరైటీ నవలలు
మార్చి 5న విడుదలయ్యాయి!

**రెండురెళ్ళుఆరు** (ఆంధ్రజ్యోతి వీక్లీ సీరియల్) ..... రూ.20/-
మల్లాది వెంకట కృష్ణమూర్తి
**గుడ్‌బై భూదేవీ గుడ్‌బై** (ఆంధ్రజ్యోతి సీరియల్) .. రూ. 20/-
ఎన్.ఆర్.నంది
**మల్లెలు.మందారాలు** (రక్తపుటేర్లుగా "ఉదయ" సీరియల్)
వసుంధర ................... రూ. 17/-
**శిక్ష**- మాదిరెడ్డి సులోచన ........... రూ.22/-
**అనురాగతరంగాలు** (ఆంధ్రపత్రిక సీరియల్) రూ. 12/-
జి.భవానీకృష్ణమూర్తి

**మల్లిక్ కార్టూన్స్** (300 కు పైగా పుస్తకరూపంలో ప్రప్రథమంగా).......... రూ.15/-
మల్లిక్
**అతివలు-అందాలు** -డా॥ బి.జి. వి.నరసింహారావు.
(ఆడవారి అందానికి అతిసులువైన సూత్రాలు) ..... రూ.15/-
**మల్లాది వెంకటకృష్ణమూర్తి రచనలు**
**చంటబ్బాయ్** (తృతీయముద్రణ) ....... రూ.25/-
**ప్రేమిస్తే ఏమవుతుంది** (ద్వితీయముద్రణ) రూ.15/-
**నక్షత్రాలొస్తున్నాయి జాగ్రత్త** ,, ... రూ.20/-

మీదగ్గరలోవున్న పుస్తక విక్రేతనడగండి. లేదా. అడ్వాన్సుపంపుతూ మాకు వ్రాయండి

**శ్రీ మహాలక్ష్మి బుక్ ఎంటర్‌ప్రైజెస్**
మ్యూజియంరోడ్, విజయవాడ-2 Ph:63322
Bachi

ఆకసాన తేలియాడుతున్నాయి.

అందరూ చదునైన బండమీదకు చేరుకున్నారు. వైదేహిమాత్రం మోకాళ్ళ చుట్టూ చేతులు వేసి పొందికగా కూర్చొని దీర్ఘంగా పశ్చిమాద్రికేసి చూస్తూంది.

మాటలు గట్టిగట్టిగా వినవస్తే తలెత్తి చూసింది శారద. వైదేహి చుట్టూ మూగి ఉన్నారు తల్లీ, తండ్రీ, అక్క, బావ, అన్నయ్య.

"అవునండీ! వాన్ కేదో రిపేర్స్ వచ్చాయట! డ్రైవర్ బండిని తీసుకుని మదనపల్లి వెళ్ళాడు." వైదేహి గొంతు.

"ఎప్పు డొస్తాడట... ప్రొద్దుగుంకుతోంది." అన్నది అన్న.

"చీకట్లో తోడేళ్ళు, పులులు తిరిగే చోటిది" అని తండ్రి.

"వాడు రాలేడట...ఏవో పెద్ద రిపేర్స్ వచ్చాయట! ఉదయాన్నే వస్తానన్నాడు." వైదేహి సమాధానం.

కుతూహలం చంపుకోలేక శారద కదిలి వారి దగ్గరకు వెళ్ళింది.

"అయితే, అంతవరకూ కొండమీదే గతి అంటావు?" అంది తల్లి.

అవునన్నట్లు తలూపింది వైదేహి.

అందరికీ భోజనం, పడక గుర్తొచ్చాయి.

"ఆల్ రైట్!" అనుకుంటూ తలా ఒక బంగళా వైపు చెదిరిపోయారు.

శారద గుండెలో గుబులు మొదలైంది. ఇంకా అక్కడే కూర్చొని ఉన్న వైదేహివంక చూసింది. శారద కళ్ళలోని అర్థింపు, వేడికోలు వైదేహి చూసిందో,లేదో కాని-

"ఏమైనా ఈ మదనపల్లె చలి బలేగా ఉంటుంది. కాకపోతే వేడి కాఫీ, ఆ పైన వెచ్చగా ఒక రగ్గూ...తోడూ ఉంటే!" ఎటో చూస్తూ స్వగతంలా అనుకుంది.

తరువాత దూరంగా అవుపించే దీపాల తోరణాలు, నిశీథిలో ప్రకృతి అందాలు వర్ణిస్తూ శారదతో మాట్లాడుతూ ఉండిపోయింది.

దట్టంగా చీక ట్లావరించాయి. అసలే కృష్ణపక్షపు రోజులు. ఎక్కడా రత్నాకర్ జాడ అవుపించ లేదు. అతడి ఊసు ఎత్తేవాళ్ళుకూడా లేరు.

చాలా సేపటికి పెద్దన్నయ్య వస్తూ అల్లంత దూరంనుంచే,"వైదేహీ" అని పిలిచాడు.

"వస్తున్నా!" లేడిలా గెంతుతూ భర్తను చేరుకుంది వైదేహి.

వాళ్ళిద్దరూ మాట్లాడుకొంటూ శారద ఉనికినే లెక్కచేయకుండా ముందుకు నడిచిపోసాగారు.

"వదినా!నేనూ...వస్తున్నా" అంది శారద.

వైదేహికి వినిపించిందో,లేదో ముందుకు సాగిపోతోంది.

ఎముకలు కొరికే ఈ చలిలో రెపరెపలాడుతున్న షిఫాన్ చీర చప్పగ చల్లబడిపోయింది. పమిట తీసి తలమీదుగా చెవుల చుట్టూ బిగించి పట్టుకుంది. పళ్ళు టకటకలాడుతున్నాయి. కడుపులోంచి, వెన్నులోంచి చలి ముంచుకువస్తూంది.

చుట్టూ చీకటి...ఎక్కడా అలికిడి లేదు. తల్లీ, తండ్రీ అందరూ తన ఉనికి మర్చిపోయారు. అందరూ స్వార్థపరులే!తను ఏమైపోవాలి...తన మన సెరిగిన వదినకూడా ఎందు కిలా చేసింది. తనను అందరూ ఎలా మర్చిపోయరు? చిమ్మచీకటి...భరించరాని చలి...ఒంటరితనం...భయం...ప్రాణభయం...ఈ చలిలో తన చావు రాసిపెట్టి ఉందా?

భుజం మీద మెత్తటి చేయి మృదువుగా తాకడంతో ఉలిక్కిపడి చూచింది. రత్నాకర్ నిలబడి ఉన్నాడు.

ఆ చేతి వెచ్చదనం నిలువెల్లా పాకింది. తన కోటు శారద భుజాలమీద కప్పాడు రత్నాకర్. అభ్యంతరం చెప్పే శక్తి లే దామెకు.

శారద గొంతు మూగబోయింది. అంతరంగంలో ఏదో కృతజ్ఞత. చేయి అందించాడు రత్నాకర్. ఆ చేయి అందుకుని వెచ్చదనంలోకి నడిచింది.

భుజం చుట్టూ చేయివేసి దగ్గరగా లాక్కుని నడిపించుకు వెళ్తున్న మనిషిని ఆమె కాదనలేక పోయింది. రత్నాకర్ ఆమెను పొదివి పట్టుకొని బంగళా వెచ్చదనంలోకి కాక జీవితపు వెచ్చదనంలోకే తీసుకు వెళ్ళాడు.

భళ్ళున తెల్లవారింది.

బయ్యిమంటూ హారన్ వినిపించేసరికి అందరూ చుట్టూ చేరారు.

సిగ్గుతో ముడుచుకుపోతున్న శారదను గమనించనట్టే ప్రవర్తించింది వైదేహి.

ఆకాశహర్మ్యాలు నిర్మించి, ఊహా సుందరుని రూపం ఎద నిలిపి, ఊహలకూ- వాస్తవానికీ పొత్తు కుదరక, ఒకరి నొకరు అర్థంచేసుకోవడానికి ప్రయత్నించకుండా, సాత్వికుడు, సహృదయుడైన భర్తను దూరంగా ఉంచిన శారద జీవితం అడవి కాచిన వెన్నె లవడం ఇష్టంలేని వైదేహి పిక్నిక్ పేరున మాస్టర్ ప్లాన్ వేసింది.

వాన్ దుమ్ము రేపుకొంటూ కొండ దిగువకు వస్తూ ఉంటే వైదేహి పెదవుల పైన విజయరేఖ విరిసింది.

★


# టాక్సు పుస్తకాలు

**సేల్సుటాక్సు:**- ఇందులో ఆంధ్ర & సెంట్రలు సేల్సుటాక్సు చట్టాలు, రూల్సు, చిన్నవ్యాపారులకు పన్నువేదనేరూలు, తనిఖీలు, నేరాలు పినాల్టీలు, టాక్సురేట్లు, అప్పీళ్లు, ముఖ్యమైన సేల్సుటాక్సు విషయాలన్నీ ఉన్నాయి. ప్రతివ్యాపారి వారిరక్షణకు తెలుసుకోదగ్గవెన్నో ఉన్నాయి. రూ.25.

**ఇన్ కంటాక్సు:**- రాబడిపన్ను, ఎస్టేటుడ్యూటీ, గిఫ్ట్సు, వెల్త్, కేపిటలుగెయిన్సు, వ్యవసాయరాబడి. అన్నివివరాలతో వాటిటాక్సురేట్లు వివిధరకాలరాయితీలు. ఇన్ కంటాక్సు సర్వవిషయాలున్నాయి. మంచిరాబడున్నవారు, సంపన్నులు వారిభద్రతకు తెలుసుకోదగ్గవెన్నో ఉన్నాయి. రూ.25.

**వ్యవహారదర్శిని:**- నిత్యజీవితంలో ఎదురయ్యే అనేక వ్యవహారాలసంబంధ, వివిధ-చట్టాలవివరాలు, పిటీషన్లు, ఫిర్యాదులు, ఉత్తరాలు, దస్తావేజులు, ఎగ్రిమెంట్లు, వివిధపత్రాలు వ్రాసేవిధానాలు, వాటిఅనేక నమూనాలతో ఉన్నాయి. అందరికి బాగా ఉపయోగించేది. రూ.15.

ఈపైమూడుపుస్తకాలను నేటివరకువచ్చిన అన్నిమార్పులతోను అడ్వకేటుమూర్తిగారు అందరికి తెలిసేలా తెలుగులో వ్రాశారు. ఇవితెలుసుకొంటే మీటాక్సుసమస్యలను, వ్యవహారసమస్యలను నిశ్చింతగా మీరే స్వయంగా సమర్థించుకొనే సామర్థ్యం వస్తుంది.


ఈ 3 పుస్తకాలు రూ. 65 కే పంపబడును. వీటిలో ఏరెండు పుస్తకాలకయినా పోష్టుఖర్చులు ఉచితం. విడిగాపోష్టుఖర్చు రూ.7 అదనం. దేశసేవప్రచురణలు, ప్లాటునెం.2, ఇందిరానగరు, వెంగళరావునగరు ఓవరుహెడ్ వాటరు టాంకు సమీపాన హైదరాబాదు-500890 కి ఉత్తరంవ్రాస్తే పైవాటిలో మీకు అవసరమైనపుస్తకాలు వి.పి.పోష్టుద్వారా మీకుపంపబడును.



గృహిణుల
ఆదరాభిమానాలు అందుకొన్న
**శాంత** టిల్టింగ్ వెట్ గ్రైండర్



santha



ధృఢమైన మోటారుతో పని చేస్తుంది.
నిశ్శబ్దమైన చలనం, 11-12 నిముషాలలో పిండి తయారీ, శుభ్రపరచడం ఎంతో తేలిక,
ఆకర్షణీయమైన రంగులతో 1 లీటరు, 1½ లీటరు, 2 లీటర్ల సైజులలో
అన్ని పట్టణములందు లభించును.

SUVARNA/PUSHPA

కంపెనీ బ్రాంచి ఆఫీస్:
**SANTHA INDUSTRIALS**
2-146/3 PATAMATA
OPP. DURGAMAHAL VIJAYAWADA-6
OUR SERVICE IS PROMPT. DO NOT INSURE IT.